విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

జగనన్నకు చెబుదాం - స్పందనలో 414 అర్జీలు

విశాలాంధ్ర-ఏలూరు: జగనన్నకు చెబుదాం -స్పందనలో అందిన అర్జీలకు సత్వరపరిష్కారాన్ని అందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తో పాటు జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, జెడ్పి సిఇఓ కె. రవికుమార్, ఆర్డిఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జివివి సత్యనారాయణ, జిఎస్ డబ్ల్యూఎస్ నోడల్ ఆఫీసరు రమణ, హాజరై ప్రజలనుండి ఫిర్యాదులను స్వీకరించారు. జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో 414 అర్జీలను స్వీకరించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ దరఖాస్తులను నాణ్యతతోపాటు నిర్దేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో వాటి పరిష్కారానికి సంబంధించిన ఫోటోతో సహా అప్‌లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అర్జీలను నిర్ణీత సమయం లోగా పరిష్కరించాలని తెలిపారు. అనంతరం జిల్లా, మండల అధికారులతో జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి మాట్లాడుతూ స్పందన అర్జీల్లో రీఓపెన్ అయిన వాటిని పెండింగ్‌లో ఉంచకుండా సత్వర పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు ,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దిశ మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా క్రాంతి ప్రియ

విశాలాంధ్ర-ఏలూరు క్రైమ్ : ఏలూరు దిశ పోలీస్ స్టేషన్ మహిళా ఎస్ఐ గా కాంతి ప్రియ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఏలూరు జిల్లా అదనపు ఎస్పి ఎంజెవి భాస్కరరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పి మాట్లాడుతూ దిశా చట్టం అమలు చేస్తూ దిశ యాప్ గురించి మహిళలకు, విద్యార్థినిలకు, మహిళా చట్టాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. బాధిత మహిళలకు భరోసాను కల్పిస్తూ మహిళలకు అండగా ఉండాలని, సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా జరుగుతున్న అనర్థాలను విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. దిశా యాప్‌పై కళాశాల, హైస్కూల్స్‌లో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.

సర్వేయర్ ఆత్మహత్య

విశాలాంధ్ర - గణపవరం: గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న సర్వేయర్ పని ఒత్తిడి వల్ల ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గణపవరం ఎస్ఐ వేముల వెంకటేశ్వరరావు సోమవారం తెలిపారు. గణపవరం మండలం జల్లి కాకినాడ గ్రామస్తుడు అద్దేపల్లి వెంకట లక్ష్మీ దుర్గారావు ఉండి మండలం కోలమూరు గ్రామం సచివాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తున్నాడు. పని భారంగా ఉంటుందని ఒత్తిడికి గురి అవుతున్నానని తన తల్లిదండ్రులతో చెబుతూ ఉండేవాడని ఆయన తెలిపారు. ఆదివారం రాత్రి 11 గంటలకు సర్వేయర్, అతని కుటుంబ సభ్యులు ఎవరి గదులలో వాళ్లు నిద్రించడానికి వెళ్లారు. తల్లి రాత్రి ఒంటి గంట సమయంలో బాత్రూం కి వెళ్లడానికి లేచి చూడగా సర్వేయర్ వంట గదిలో ఫ్యానుకు ఉరి వేసుకుని వేలాడుతున్నట్లుగా ఆమె గుర్తించింది. కుటుంబ సభ్యులు క్రిందికి దించి చూడగా సర్వేయర్ అప్పటికే మృతి చెంది ఉన్నట్లు తండ్రి అద్దేపల్లి నాగేశ్వరరావు సోమవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుండెపోటుతో సచివాలయ ఉద్యోగి మృతి

విశాలాంధ్ర-టి నరసాపురం: గుండె పోటుతో సచివాలయ ఉద్యోగి మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చింతలపూడి మండలం కంచన గూడెం గ్రామానికి చెందిన బోడా సుధీర్ (34) టి .నరసాపురంలో సచివాలయం1లో డిజిటల్ అసిస్టెంట్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో మక్కినవారిగూడెంలో ఉదయం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఆయనకు కళ్ళుతిరిగినట్లు ఉండడంతో చింతలపూడి మండలం ఎర్రగుంటపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్ళాడు. పరిస్థితి విషమించి ఆసుపత్రిలోనే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు.

371 మందికి వైద్య సేవలు

విశాలాంధ్ర- ఉంగుటూరు : ప్రతి కుటుంబానికి ఆరోగ్యపరంగా సురక్షితంగా ఉంచే కార్యక్రమమే 'జగనన్న ఆరోగ్య సురక్ష అని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోమవారం తిమ్మాయిపాలెం, కొత్తగూడెం, గోపీనాథ పట్నలకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఉంగుటూరు ఎంపీడీవో ఎన్. ప్రేమాన్విత గోపీనాథ్ పట్నం లో ప్రారంభించారు.371 మందికిగా పై గా వైద్యులు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్పంచులు విష్ణుమూర్తి, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

మక్కినవారిగూడెం హైస్కూల్లో ఆక్రమణల తొలగింపు



విశాలాంధ్ర-టి నరసాపురం: మక్కినవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తహశీల్దార్ జెవి సుబ్బారావు సోమవారం ఆక్రమణలను తొలగించారు. పాఠశాల ఆట స్థలాన్ని కొందరు స్థానికులు ఆక్రమించి పశువులను కట్టేస్తుండడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. వెంకటేశ్వరరావు పలుమార్లు ఆక్రమణదారులను హెచ్చరించినప్పటికి వారి తీరు మారకపోవడంతో తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. రెవెన్యూ, పోలీసు సిబ్బందితో కలసి తహశీల్దార్ ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపట్టారు. ఆక్రమణలు తొలగించి పాఠశాల గ్రౌండ్ లో ఎటువంటి ఆక్రమణలు చేపట్టకుండా ఉండేందుకు ఇటుకలతో గోడ నిర్మాణానికి ఆదేశాలు జారీ చేయడంతో పాఠశాల సిబ్బంది గోడ నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ మాధవ రెడ్డి, వీఆర్వో జల్లా సుభాష్ చంద్ర బోస్ తదితరులు పాల్గొన్నారు.

గుడిపాడులో కొనసాగుతున్న నిరాహారదీక్షలు

విశాలాంధ్ర-ముసునూరు: ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కక్ష సాధింపు పరిపాలన కొనసాగిస్తున్నాడని రాష్ట్ర తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దె రఘుబాబు విమర్శించారు. సోమవారం మండలంలోని గుడిపాడులో మాజీ ముఖ్యమ ంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టునకు నిరసనగా రిలే నిరాహార దీక్షలో గద్దె రఘుబాబు, కొల్లి గంగారామ్, మండలపు ధర్మరాజు, మండలపు బుజ్జి,కొల్లి కృష్ణయ్య, బోగోలు సత్యనారాయణ,లక్కపాము కాంతారావు, మండలపు భాను, రమేష్,పుల్లయ్య ,శ్రీను,రాంబాబు,మాజీ ఎంపిపి కొల్లి వెంకటనర్సమ్మ,మధు తదితరులు పాల్గొన్నారు.

మూడేళ్లుగా మూసేసిన ఆపరేషన్ థియేటర్

కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల కోసం అవస్థలు

విశాలాంధ్ర- చాట్రాయి: వైద్య రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్నామని పాలకులు ప్రచారం చేస్తుంటే చేతలు గడప దాటడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొత్త పథకాల సంగతి దేవుడెరుగు చాట్రాయి మండల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ మూసేసి మూడేళ్లు అవుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని గత కొద్ది రోజుల క్రితం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో చర్చనీయాంశం అయ్యింది. 20 20లో కరోనా వచ్చినప్పటి నుంచి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయడం నిలిపివేశారు. ఆనాటి నుండి ఈనాటి వరకు ఆపరేషన్ థియేటర్ను మూసివేసి ఉంచారు. ఇంకా చెప్పాలంటే ఒక స్టోర్ రూమ్‌గా మారి పోయింది. ఇటీవల కాలంలో మరమ్మతులు చేయడం కోసం పనులు ప్రారంభించి ఎక్కడికి అక్కడే వదిలివేయడం వలన గోడలకు పెట్టిన పెద్ద రంధ్రాల నుంచి పాములు వచ్చి పడగలు విప్పాయని ఆసుపత్రి సిబ్బంది భయాందోళనకు గురయ్యారని తెలిసింది. తేళ్లు, మండ్రగబ్బాలు కూడా పదేపదే వస్తుంటే ఆరంధ్రాలలో గోనె సంచులు ఉండలు చుట్టి పెట్టారని తెలిసింది. డాక్టర్ రూంలో కూడా కనీస మౌలిక వసతులు లేవని తెలుస్తోంది. గడచిన మూడు సంవత్సరాలుగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు నిలిపివేయడం వలన 14 సచివాలయాల పరిధిలో కాన్పులు వచ్చిన వందలాది మంది మహిళలు ఆపరేషన్ల కోసం పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావనే చెప్పాలి. ఆపరేషన్ నిలిపివేయడానికి ప్రధాన కారణం ఆస్పత్రి భవనం పై కప్పు(స్లాబ్) పెచ్చులు ఊడి కింద పడుతున్నాయని ఆపరేషన్ చేస్తున్న సమయంలో అటువంటి పెచ్చులు ఊడిపడితే ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉండటం వలన ఆపరేషన్ నిలిపివేయడానికి ప్రధానమైన కారణం అని తెలుస్తోంది. స్లాబ్ లీక్ అయి వర్షం వచ్చినప్పుడు పలుచోట్ల నుండి నీరు కారడం చాలా మామూలు అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూర్వం రోజులలో తాటాకిళ్ల కప్పడం ఆలస్యమైనప్పుడు వర్షాలకు గోతులు పడి నీళ్ళు కారుతుంటే కురుస్తున్న చోట నీళ్ల మడుగు అవ్వకుండా ఉండడానికి కంచాలు ,బేసిన్లు ,గిన్నెలు ఎలాగైతే పెట్టేవారో అలా కూడా పెట్టుకునే పరిస్థితి లేదని తెలుస్తుంది. ఇంత గొప్పలు చెప్పుకునే పాలకులు ఆపరేషన్ థియేటర్ మూసి మూడేళ్లు అవుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదు అనేది ప్రశ్నార్థకంగా మారింది.

చేగువేరా స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-ఏలూరు: చేగువేరా స్ఫూర్తితో యువత ఉద్యమించాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో చేగువేరా 56వ వర్ధంతి జరిగింది. చేగువేరా చిత్రపటానికి మన్నవ కృష్ణ చైతన్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ చేగువేరా అంతర్జాతీయ విప్లవ కెరటం, గొప్ప మానవతావాది అని కొనియాడారు. జీవితపు చివరి క్షణం వరకూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప పోరాట యోధుడని కీర్తించారు. 1928లో అర్జెంటీనా దేశంలో జన్మించి 1953 లో వైద్య విద్య పూర్తి చేశాడన్నారు. ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా తీవ్రంగా ప్రతిఘటించే లక్షణం ప్రతి విప్లవకారుడికి ఉండాలని 'చే' ప్రకటించాడన్నారు. ఫైడల్ కాస్ట్రో నాయకత్వాన ఏర్పడిన విప్లవ ప్రభుత్వంలో 'చే' పలు కీలక బాధ్యతలు నిర్వహించారన్నారు. అమెరికా ఆధ్వర్యంలోని బొలీవియా కిరాయి దళాలు ఆయనను బంధించాయని,మరుసటి రోజే కిరాతకంగా హత్య చేశాయన్నారు. చేగువేరా స్ఫూర్తితో నేటి యువత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానా లకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేడు పెట్టుబడిదారీ ప్రపంచాన్ని ఆర్థిక సంక్షోభం అతలాకుతలం చేస్తున్నదన్నారు. దీని ఫలితంగా ప్రజల జీవితాలు ఛిన్నాభిన్నం అవుతున్నాయని విమర్శించారు. ప్రపంచంలో సోషలిస్టు రాజ్యాన్ని ఏర్పరచడం కోసం చేగువేరా చేసిన ఉద్యమాలు అనిర్వచనీయం అన్నారు. చేగువేరా చిత్రపటానికి జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడుపు కన్నయ్య, ప్రజానాట్యమండలి నాయకులు బళ్ల కనకదుర్గారావు, తమ్మా విశ్వేశ్వర రావు, సిపిఐ నాయకులు యర్రా వెంకటేశ్వర్లు, గేదెల నాగేశ్వరరావు, ఎ.అప్పలరాజు, కె.లోమి, పాల రామకృష్ణ, ఎస్.ఎఫ్.ఐ డబ్ల్యూ నాయకులు మన్నవ యామిని,జి. స్వాతి, స్వప్న తదితరులు నివాళులర్పించారు.

ఎక్స్‌ప్రెస్ రైల్లో జనరల్ బోగీలను పెంచాలి

సీపీఐ, ఏఐవైఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర - ఏలూరు : ఎక్స్‌ప్రెస్ రైల్లో జనరల్ బోగీలను పెంచాలని సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్, ఏఐవైఎఫ్ ఏలూరు జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు కురెళ్ల ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక ఏలూరు ప్రధాన రైల్వేస్టేషన్ జనరల్ మేనేజర్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హేమశంకర్, ప్రసాద్ మాట్లాడుతూ కరోనా కారణంగా నిలిపివేసిన ప్యాసింజర్ రైళ్ల తరువాత ఎక్స్‌ప్రెస్‌లుగా మార్చారని దీని వలన సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఎక్స్‌ప్రెస్ రైళ్లు తిరగడంతో ఎక్కువ రిజర్వేషన్లు ఉన్న కారణంగా పాసింజర్ రైళ్లు లేకపోవడంతో ఎక్కువ స్టేషన్లు మూసివేశారన్నారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లు జనరల్ బోగీలు తక్కువగా ఉండడంతో పేదలు దూర ప్రయాణాలు చేయాలంటే అవస్థలు పడుతున్నారని అన్నారు. రైల్వేను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని సిపిఐ, అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

వేధింపులకు పాల్పడిన వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - లింగపాలెం : వైద్యాధికారిణి వేధింపులు వల్ల ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఎఎన్ఎం శర్వాణికి న్యాయం చేయాలని కోరుతూ లింగపాలెం మండలంలోని సచివాలయాలలో పనిచేస్తున్న ఎఎన్ఎంలు లింగపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు సోమవారం నిరసన చేపట్టారు. శర్వాణిని వేధించటంతోపాటు ఈమెపై వ్యక్తిగత అసత్య ఆరోపణలు చేస్తూ వాట్సప్ గ్రూప్‌లో పోస్టులుపెట్టిన లింగపాలెం వైద్యాధికారిణి సంధ్యారాణిపై చర్యలు తీసుకోవాలంటూ వీరు డిమాండ్ చేశారు. వీరంతా విధులు బహిష్కరించి నల్ల బ్యాడ్జీలు పెట్టుకుని నిరసనకు దిగారు. వీరి నిరసనకు సిఐటియు వైద్య విభాగపు జిల్లా అధ్యక్షులు డి.ఎన్.వి.డి.ప్రసాద్, ఎపిజెఐఎ అసోసియేషన్ నాయకులు నల్లా అప్పారావు, ఎఎన్ఎంల అసోసియేషన్ నాయకులు హేమలత, సుహాసిని, పాప, కుమారి నిరసనకు మద్దతు తెలిపారు. వైద్యాధికారిణి వేధింపుల వల్లే శర్వాణి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని ఈ సంఘటన జరిగాక కూడా ఈమెపై వైద్యాధి కారిణి అసభ్యఆరోపణలు చేస్తూ పోస్టు పెట్టటం దారుణమని అన్నారు. వైద్యాధికారిణి వల్ల ఎదుర్కొన్న ఇబ్బందులను లిఖితపూర్వకంగా ఫిర్యాదులను ఎఎన్ఎంల నుంచి ఈమె తీసుకు న్నారు. వైద్యాధికారిణి సంధ్యారాణి తమ వద్దకు వచ్చి క్షమాపణలు చెప్పాలని నిరసనకారులు పట్టుపట్టారు. మీకు జరిగిన అన్యాయాలపై జిల్లా వైద్యాధికారికి నివేదిక ఇస్తానని తగు దర్యాప్తు చేయించి న్యాయం జరిగేలా చూస్తానని ఎఎన్ఎంలకు డివిజన్ వైద్యాధికారిణి హామీ ఇచ్చారు. ఎఎన్ఎంలు నిరసన చేస్తున్న ప్రాంతా నికి వైసీపీ నాయకులు మండలపు సాయిబాబా, ప్రభాకరరెడ్డి, రావి కొండయ్య, మందడపు నరసింహారావు తది తరులు వచ్చి దీనిపై విచారణ చేయించి న్యాయం చేయాలని కోరారు. ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా ధర్మాజీ గూడెం ఎస్ఐ చెన్నారావు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

IN THE HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATI

C.M.A.No: 661 / 2010

Civil Miscellaneous Appeal to revise the Order / decree in W.C.No: 14/2009, Dated 17-05-2010 on the file of Commissioner for Workmen Compensation and Deputy Commissioner of Labour, Eluru

BETWEEN:

THE NATIONAL INSURANCE COMPANY LTD

Rep by its Divisional Manager Divisional Office, Canal Road, Eluru, West Godavari District. - Appellant

AND

1. Sri Bathula Sudhakar

2. Sri V Nageswara Rao - Respondents

To

Respondent No-1

Sri Bathula Sudhakar, S/o. Rama Rao @ Isreal, Driver of Lorry No AP 16 TT 5297, R/o. H NO 3-24-1, John Street, NR Peta, Eluru, West Godavari District.

NOTICE

Take Notice that an appeal from the above decree/order has been presented by the above named appellant/petitioner and registered in this court and that if you intend the same you must enter your appearance in this court and give notice thereof to the appellant or petitioner or his pleader after service of the notice on you.

If no appearance is entered on your behalf by yourself, your pleader, or someone by law authorized to act for you in this appeal/revision it will be heard and decided in your absence.

(BY ORDER OF THE COURT)

Adjournment Date: 31-10-2023

M. MURALI KRISHNA

Advocate for Appellant, Vijayawada.

విద్యుత్ స్మార్ట్ మీటర్లను నిలిపివేయాలి

విశాలాంధ్ర - కామవరపుకోట : విద్యుత్ స్మార్ట్ మీటర్లను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం సోమవారం కామవరపుకోట మండల పరిషత్ కార్యాలయం వద్ద సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి సిపిఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు మాట్లాడుతూ నేడు విద్యుత్ వినియోగదారులందరికీ భారీగా విద్యుత్ బిల్లులు వస్తున్నాయని, ప్రతినెల విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెరుగుతున్నాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడబలుక్కుని విద్యుత్ వినియోగదారులపై భారం మోపుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు జగన్మోహన్‌రెడ్డి కాబోయే ముఖ్యమంత్రి తానేనని తాను అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని అన్ని వర్గాల వారికి విద్యుత్ 200 యూనిట్లు ఉచితంగా ఇస్తానని ప్రజలకు మాయమాటలు చెప్పి హామీలను అమలు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎం. దుర్గారావు, బాలిన రమణారావు, నల్లమోతుల కృష్ణ, జల్లి దుర్గారావు, సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.

రైతులు, గిరిజనులకు మధ్య భూ వివాదం

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: మండలంలో సరిపల్లి రెవెన్యూ పరిధి వంగ బొత్తప్పగూడెం గ్రామంలో రెండు రోజుల నుండి రైతులకు, గిరిజనులకు, మధ్య భూమి విషయంలో వివాదం చోటు చేసుకుంది. ప్రస్తుతం భూమిని సాగు చేసుకుంటున్నా రైతులు తమ తాత ముత్తాతల నుండి ఈ పొలంలోని వ్యవసాయం చేసుకుంటున్నామని, ఇప్పుడు గిరిజనులు వచ్చి ఈ పొలం మాది అని పొలంలోని వ్యవసాయం చేసుకుంటే అడ్డుకుంటున్నారని రైతు గద్దె కార్తీక్ తెలిపారు. రైతులు సాగు చేసుకుంటున్న భూమి 50 ఎకరాలు ఉంటుంది. 50 ఎకరాల భూమి తమకి చెందిందంటూ గిరిజనులు రైతులను వ్యవసాయం చేసుకోకుండా అడ్డుపడుతున్నారు. ఈ విషయాన్ని సంబంధిత రెవెన్యూ అధికారులకు రైతులు, గిరిజనులు తెలియజేసినప్పటికీ రెవెన్యూ అధికారులు ఈ విషయం కోర్టులో ఉందని సరిగా స్పందించకపోవడంతో గిరిజనులకు, రైతులకు మధ్య వివాదం చోటు చేసుకోవడంతో విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని భూమి విషయం కోర్టులో ఉండడం వలన పొలాలలోని రైతులు, గిరిజనులు ఉండవద్దని ఇరువురిని పోలీసులు బయటకు పంపివేశారు.

పాఠశాలకు ఉపాధ్యాయులను భర్తీ చేయాలి

విశాలాంధ్ర - కలిదిండి: మట్టగుంట గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఉపాధ్యాయులను భర్తీ చేయాలని టిడిపి బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు. శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం స్థానిక ఎంఆర్సి కార్యాల యంలో మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టగుంట గ్రామంలో ఉన్న పాఠశాలలో 8 మంది ఉపాధ్యాయులకు ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. సోషల్, హిందీ సబ్జెక్టులు బోధించే వారే తప్ప మిగిలిన సబ్జెక్టులకు బోధించే ఉపాధ్యాయులు లేరున్నారు. ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, నాడు నేడు లో విద్యా రంగానికి పెద్దపీట వేసామని చెప్పుకుంటున్న జగన్ ప్రభుత్వం ఉపాధ్యాయులు కొరత కారణంగా విద్యా రంగానికి తూట్లు పొడుస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చినాక డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి ఉపాధ్యాయులను భర్తీ చేయలేదని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి మట్టగుంట పాఠశాలకు ఉపాధ్యాయులను భర్తీ చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు బల్ల. రాజు, తిరుమల శెట్టి. ఈశ్వర పరశురాముడు, కొల్లాటి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

409 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - ముసునూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామస్తులకు ఎంతో ఉపయోగపడుతుందని ఎంపిడిఓ జి.రాణి అన్నారు. సోమవారం చింతలవల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సర్పంచ్ పిల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 409మంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన్నట్లు వైద్యులు యం.కిరణ్‌కుమార్,డాక్టర్ కరిముల్లా ,ఇఓపిఆర్‌డి బసవరాజు అచ్యుత సత్యనారయణ,సూపరిడెంట్ కూచిపూడి సాయిరామ్,సీనియర్ అసిస్టెంట్ యస్.శ్రీనివాసరావు ,జూనియర్ అసిస్టెంట్ సన్నీరాజన్ ,పంచాయతీ కార్యదర్శి ఆరేపల్లి వెంకటేశ్వరరావు,అంగన్‌వాడి సిబ్బంది,ఆశాలు,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

స్పందన అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర-భీమవరం: స్పందన అర్జీదారులకు శాశ్వత పరిష్కారం చూపాలని సంబంధిత అధికార్లకు జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన స్పందన కార్యక్రమానికి జిల్లా నలు మూలల నుండి వచ్చిన అర్జీదారులనుంచి అర్జీలను జిల్లా కలెక్టరు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ స్పందన దరఖాస్తులు మళ్లీ రీఓపెన్ అవ్వని విధంగా పరిష్కారం చూపాలన్నారు. మండల స్థాయిలో స్పందన కార్యక్రమం అత్యంత భాధ్యతతో నిర్వహించినట్లయితే జిల్లా స్పందన కార్యక్రమంకు ఎక్కువ ప్రజలు వచ్చే అవకాశం ఉండదని, మండల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సోమవారం స్పందన ద్వారా 346 అర్జీలు అందాయి.జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.కృష్ణవేణి, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, డియల్డివో కెసిహెచ్ అప్పారావు, డియస్పి బి. శ్రీనాథ్, ఆర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేటు ట్రిబ్యునల్ మెంబరు మేళం దుర్గా ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన సినీ నటి నేహాశెట్టి

విశాలాంధ్ర-ఏలూరు: నగరంలో సినీ నటి నేహాశెట్టి స్థానిక ఆర్ఆర్ పేటలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఆర్ షాపింగ్ మాల్‌ను సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా నేహాశెట్టి మాట్లాడుతూ ఏలూరులో నూతనంగా ఎస్ఆర్ 11 వ బ్రాంచ్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. వినియోగదారుల అభిరుచులమీద మంచి అవగాహన కలిగి ఉండడం వలన లేటెస్ట్ వెరైటీలు అతి తక్కువ ధరలలో అందిస్తున్నట్టు తెలిపారు. షాపింగ్ మాల్ లోని అన్ని ఫ్లోర్లలో అమ్మకాలు చేస్తున్న వెరైటీలను ఆమె పరిశీలించారు. ముందుగా నేహాశెట్టి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈసందర్భంగా ఎస్ఆర్ షాపింగ్ మాల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎల్ఎన్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత 17 సంవత్సరాల సుదీర్ఘమైన అనుభవంతో దేశంలోనే పేరు పొందిన తయారీదారుల నుండి నాణ్యమైన వస్త్రాలను కస్టమర్స్ లకు అందించడం జరుగుతుందని, ఏలూరులో 15వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో విశాలమైన పార్కింగ్ సదుపాయం, కుటుంబంలో అందరికి కావలసిన వస్త్రాలు అన్ని ఒకటే చోట కలిగిన సకుటుంబ వస్త్రాలయం అన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా మార్కెట్ లో ఎక్కడా లేని అతి తక్కువ ధరలు కలిగిన ఆఫర్ లను వినియోగించుకోగలరని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ మాజీ ఎంపీ మాగంటి బాబు, ఏలూరు టీడీపీ ఇంచార్జ్ బడేటి చంటి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు వి. పూజారి, ఏ శివ కేశవ రెడ్డి, సీనియర్ మేనేజర్, బ్రాంచ్ మేనేజర్ శివా రెడ్డి, షాపింగ్ మాల్ సిబ్బంది, యాజమాన్యం కొనుగోలు దారులు పాల్గొన్నారు.

సహచట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయండి

విశాలాంధ్ర-మండవల్లి: సమాచారహక్కు చట్టం అమలులోకి వచ్చి 18 సంవత్సరాలు గడుస్తున్నా ప్రజల్లో చట్టంపై అవగాహన అంతంత మాత్రంగానే ఉందని ఐక్యవేదిక నాయకులు అన్నారు. ప్రతి నెల మూడవ శుక్రవారం సమాచారహక్కు దినంగా పరిగణించాలని, చైతన్య సదస్సులు నిర్వహించాలని సెక్షన్ 4(1) బి పై అవగాహనను కల్పించాలని ఐక్యవేదిక నాయకులు సోమవారం మండవల్లిలో స్పందనలో తహసీల్దారు కార్యాలయ అధికారికి అర్జీ ఇచ్చారు. కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకుల ఎల్ఎస్ భాస్కరరావు,తెంటు అప్పారావు,బండి రంగారావు తదితరులున్నారు.

తక్షణం తాగునీటి సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర- నూజివీడు : ప్రజలకు నిత్యావసరాలు తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యులు ముద్దర బోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు మండలం, గొల్లపల్లి శివారు వేంపాడు అగ్రహారం ప్రాంతంలో తాగునీటి సమస్యలపై నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శరాజేందర్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో దాదాపు 150 ఇళ్లకు పైగా గృహాల్లో నివాసం ఉంటున్నారని వారికి తగినట్లుగా తాగునీటి సమస్యను పరిష్కరించి చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయడం లేదన్నారు. తాగునీరు, విద్యుత్, రహదారులు తదితర మౌలిక సదుపాయాలను గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కనీసం మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేయలేని దుస్థితిలో గ్రామీణ ప్రాంతాలు ఉన్నాయి అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో తక్షణం తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఈ సందర్భంగా ముద్దరబోయిన కోరారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

విశాలాంధ్ర-ముదినేపల్లి : ప్రకృతి వ్యవసాయ సహజ సిద్ధమైన కూరగాయలతో, బియ్యాలతో మంచి ఆరోగ్యంతో మనుగడ సాగించవచ్చని తహసిల్దార్ కె. శ్రీనివాస్, ఎంపీడీవో పి. మల్లేశ్వరి, ఏవో వేణుమాధవ్ పేర్కొన్నారు. రెవెన్యూ కార్యాల యం వద్ద వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సహజ వ్యవసాయ ఉత్పత్తులు, సహజసిద్ధమైన కూరగాయలు, బియ్యం తదితర ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు.ఎన్ఎఫ్ఏ అనంతపద్మనాభం ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఈ స్థలంలో కూరగాయలు విక్రయించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసరావు, ఎల్ టు డిజిటల్ గౌతంకుమార్, మండల ఇన్‌చార్జి నారాయణ, ఐసిఆర్‌పిలు అనూష, సుధాకర్, సెర్ప్ సీసీలు పాల్గొన్నారు.

భువనేశ్వరిని కలిసిన శివరామరాజు

విశాలాంధ్ర-ఉండి: ఉండి మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు తన మిత్రబృందంతో కలిసి సోమ వారం రాజమండ్రిలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి భువనేశ్వరిని కలిసి సంఘీభావం తెలిపారు. చంద్రబాబు వెనుక తెదేపా కుటుంబ సభ్యులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాష్ట్ర ప్రజలు అందరూ ఉన్నారని అధైర్య పడవద్దని వారన్నారు. జగన్ పాలనకు స్వస్తి పలికేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు పాలన కోరుకుంటున్నారని తెలిపారు. చంద్రబాబు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. చంద్రబాబు చేసిన అభివృద్ధి ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరని రానున్న ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి వస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ సాగిరాజు సాంబశివరాజు, మోపిదేవి నాగ శ్రీనివాసరావు, లంక మాజీ ఎంపీటీసీ నరసింహస్వామి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం రూరల్: విద్యార్థులు చిన్నతనం నుంచే పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి సూచించారు. తణుకు పట్టణంలోని బెల్ వెదర్ ఇంటర్నేషనల్ స్కూల్లో 6 నుంచి 9వ తరగతి చదువుతున్న 106 మంది విద్యార్థులు శుక్రవారం ఏపీ నిట్ ప్రాంగణాన్ని సందర్శించారు.

ప్రాంగణంలోని ప్రయోగశాలలు, వర్క్ షాపులు, గ్రంధాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో రాణించాలంటే మార్కులొక్కటే సరిపోవని, ప్రతి విద్యార్థి వివిధ అంశాల్లో లోతైన విశ్లేషణ, వ్యక్తిగత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిందేనన్నారు.విద్య, వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి మరింత పెరుగుతుందని వివరించారు. రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ అసోసియేట్ డీన్ డాక్టర్ వి.సందీప్ మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యం నుంచే పుస్తక పఠనాన్ని అలవాటు చేస్తే అవి వారికి వెలకట్టలేని విజ్ఞానాన్ని అందిస్తాయని చెప్పారు. ప్రతి విద్యార్థి తన శక్తిసామర్థ్యాలను అంచనా వేసుకుని తన బలహీనతలను గుర్తించడంతోపాటు వాటిని సరిదిద్దుకునే మార్గాల వైపు అన్వేషించాలన్నారు. లక్ష్య సాధనకుఎన్ని అవరోధాలు ఎదురైనా వాటిని అధిగమిస్తూ ముందుకు సాగితే విజయ శిఖరాలను సులువుగా చేరుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో బెల్ వెదర్ స్కూల్ డైరెక్టర్ దీపక్, ఉపాధ్యాయులు కల్యాణి, అఖిల్, రాకేష్ తదితరులు పాల్గొన్నార

కోలాహలంగా వైఎస్సార్సీపీ ప్రతినిధుల సభ

విశాలాంధ్ర - నిడమర్రు: సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన వైఎస్సార్సీపీ ప్రతినిధుల సభకు అన్ని నియోజకవర్గాల నుంచి పార్టీ నాయకులు కదిలి వచ్చారు. దీంతో కార్యక్రమం జరిగే విజయవాడలోని

ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం కోలాహలంగా మారినట్లు నిడమర్రు వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ సంకు సత్య కుమార్ తెలిపారు.పలువురు నాయకులు మా నమ్మకం నువ్వే జగన్, వై నాట్ 175 ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నిడమర్రు ఎంపీపీ దనుకొండ ఆదిలక్ష్మి, జడ్పిటిసి సభ్యులు కోడే కాశీ, గణపవరం జడ్పిటిసి సభ్యులు దేవరపు సోమలక్ష్మి, వైస్ ఎంపీపీ సమయం వీర రాఘవులు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు నౌడు అచ్యుత రామారావు, వైఎస్ఆర్ పార్టీ టీమ్ పాల్గొన్నారు.

రత్తయ్యకు జనసేన పరామర్శ

విశాలాంధ్ర -గణపవరం : రత్తయ్య త్వరగా కోలుకుని ప్రజలకు, పార్టీకి సేవలు అందించాలని ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ పత్సమట్ల ధర్మ రాజు అన్నారు. సోమవారం గణపవరం మండలం కొమర్రు గ్రామానికి చెందిన జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి గంగుమోలు చిన రత్తయ్య ఇటీవలే

అనారోగ్యానికి గురయ్యారు. ఆయనను ధర్మరాజు పరామర్శించారు. ధర్మరాజుతో పాటు నిడమర్రు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు నిమ్మల దొరబాబు,ఉంగుటూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు పంది రాంబాబు,వంగ రఘు,సూరత్తుల అయ్యప్ప,తోట శ్రీను,తానేటి జోగేశ్వరావు, మైలవరపు సురేంద్ర,వెజ్జు రాంబాబు,గౌతు బాల భాస్కర్, తాడిశెట్టి శివ ప్రసాద్,కె వీరభద్రరావు,మద్దాల ఉమ,ఇల్లిందల సురేష్,గౌతు రాజేష్,కొత్తపల్లి చంటి,వడ్డీ వెంకట్,గౌతు వెంకన్న,నెర్సు శ్రీను,సూరి,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కావాలని శివుడి సేవలో శివరామరాజు

విశాలాంధ్ర-ఉండి: తేదేపా జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కడిగిన ముత్యంలా జైలు నుండి విడుదల కావాలని కోరుతూ ఉండి మాజీ ఎమ్మెల్యే వేటుకూరు వెంకట శివరామరాజు ఉండి మండలం ఎన్ ఆర్ పి అగ్రహారం శ్రీవిశ్వేశ్వర స్వామి వారి దేవాలయం, శ్రీవల్లి దేవ సమేత

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయంలోనూ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివరామరాజు మాట్లాడుతూ చంద్రబాబు సంపూర్ణ ఆరోగ్యంతో, నిర్దోషిగా బయటకు రావాలని కోరుతూ సోమవారం శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్టు తెలిపారు. ప్రజలలో చంద్రబాబుపై ఉన్న ఆదరాభిమానాలను చూడలేక ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి జగన్ అరెస్టు చేయించారని ఆయన ధ్వజమెత్తారు. ఎన్ని అక్రమ కేసులు బనాయించినా రానున్న ఎన్నికల్లో చంద్రబాబు విజయ దుందుభి మోగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ సాగిరాజు సాంబశివరాజు, దూసనపూడి రాంబాబు, పూసపాటి వెంకట రాజు, కన్నిగంటి రూత్ కళ, మోపిదేవి నాగ శ్రీనివాసరావు, పరిమి కాశీ, శివ, దుర్గారావు, ఫణీంద్ర వర్మ, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ఆటల పోటీల్లో కోపల్లె విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర-కాళ్ళ : విభిన్న ప్రతిభావంతులకు పశ్చిమగోదావరి జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి ఆటలు పోటీలలో కోపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటారని ప్రధానోపాధ్యాయురాలు నిర్మలా దేవి తెలియజేశారు. భీమవరం చింతలపాటి బాపిరాజు ఉన్నత పాఠశాలలో జరిగిన

క్రీడల్లో కోపల్లె ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థులు పలు విభాగాల్లో నలుగురు స్వర్ణం సాధించగా, ఒక్కరు రజితం, నలుగురు కాంస్య పథకాలు సాధించారని ఆమె తెలియజేశారు. డిజేబుల్ ఏడి జి సి హెచ్ ప్రభాకర్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. గ్రామ పెద్దలు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ డి ఎస్ ఉపాధ్యాయిని జ్యోతిర్మయి, ఏ సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

11న జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర-భీమడోలు: ప్రతి బుధవారం, శుక్రవారం మండలస్థాయిలో జేకేసి గ్రీవెన్స్ డే నిర్వహణలో భాగంగా భీమడోలు మండలంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఈ నెల 11వ తేదీ బుధవారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. భీమడోలు జంక్షన్, బెనర్జీ ఆసుపత్రి

సమీపంలో కాట్రగడ్డ కళ్యాణ మండపంలో ఈనెల 11వ తేదీ బుధవారం ఉదయం గం.10 నుంచి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భీమడోలు మండలం ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చని తెలిపారు. మండలస్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో అందరు జిల్లా అధికారులతో కలిసి నిర్వహించడం జరుగుతుందన్నారు.

చంద్రబాబుపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్న వైసీపీ

విశాలాంధ్ర-జంగారెడ్డి గూడెం : వైసీపీ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర మాజీ మంత్రి పితాని సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వ తీరును విమర్శించారు. సోమవారం జంగారెడ్డిగూడెం

పట్టణంలోను, మండలంలోని గురవాయిగూడెం గ్రామంలోనూ టిడిపి ఆధ్వంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలకు పితాని సంఘీభావం తెలిపారు. ఈ దీక్షల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మోకాళ్లపై కూర్చుని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ ప్రతిపక్షాలపై టీడీపీ నేతలపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ జైళ్ళ పాలు చేస్తున్నారన్నారు. రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన అధికారులు,వ్యవస్థలు సక్రమంగా పనిచేయకపోతే వ్యవస్థలు నాశనమైపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు జగ్గవరపు ముత్తారెడ్డి, కోనేరు సుబ్బారావు, మండవ లక్ష్మణరావు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు, ఆకుమర్తి రామారావు సొంగా రోషన్ కుమార్,బొమ్మాజి అనిల్ కుమార్,పెనుమర్తి రామకుమార్ పరిమి సత్తిపండు, షేక్ ముస్తఫా, బొబ్బర రాజుపాల్, కుమార్ పాతూరి అంబేద్కర్ , తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దత్తాశ్రమంలో దసరా ఉత్సవాలను విజయ వంతం చేయాలి

విశాలాంధ్ర -కైకలూరు : కోటి కుంకుమార్చన లలితా సహస్రనామ పారాయణం, సప్తశతి శత చండీ యాగం కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని దత్తాశ్రమ కార్యనిర్వాహణాధికారి గురజాడ ఉదయ

శంకర్ కోరారు. లోకముడి దత్తాశ్రమంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణపతి సచ్చిదానంద స్వామి ఆశీస్సులతో మునుపెన్నడూ లేని విధంగా దత్తాశ్రమంలో దసరా మహోత్సవాన్ని కోటి కుంకుమార్చనతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహా సంకల్పాన్ని ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి లోక కళ్యాణార్థం జరిపించేలా చూస్తున్నామన్నారు. ఈనెల 15 నుంచి 24 వరకు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని మైసూర్ దత్త పీఠా గణాపాటి ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో రిత్వికల బృందం ఎంతో వైపేతంగా చేస్తుందన్నారు. ఈ కోటి లలితా సహస్ర కుంకుమార్చన చండీయాగము వల్ల శరీర రుగ్మతలు ,దోష నివారణ, ధన సంపదల ప్రాప్తి, సంతాన ప్రాప్తి, మాంగల్యబలం, ఆయుష్ పెంపు, కళ్యాణ ప్రాప్తి తోపాటు చుట్టుపక్కల ప్రాంతాలన్నీ సుభిక్షంగా సస్యశ్యామలంతో ఉంటాయని తెలిపారు. ఈ బృహత్ర కార్యక్రమంలో 600 నుంచి 1000 మంది వరకు స్త్రీ పురుషులు పాల్గొని రోజుకు 10 లక్షలు సార్లు నామార్చన చేస్తున్నట్లు వివరించారు. భారీ ఎత్తున నిర్వహించే ఈ కార్యక్రమాలకు నియోజకవర్గంలో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. పాల్గొనదలిచే భక్తులు ఎటువంటి రుసుము పూజా సామాగ్రి తీసుకురావాల్సిన అవసరం లేదని వాటన్నిటిని దత్తాశ్రమంలోనే ఇస్తారని చెప్పారు.. ఈ పది రోజులు పాటు పాల్గొనే భక్తులకు అన్న ప్రసాదాలను కూడా వడ్డించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కొండ్రెడ్డి వెంకట సత్యనారాయణ, ఆర్ వి ఎస్ సూర్యనారాయణ, కే. శివప్రసాద్, హరి మోహన్, రాజేంద్ర ప్రసాద్ ,వి.శ్రీనివాసరావు ,జవ్వాది మురళి అద్దేపల్లి మురళి, దాసరి శ్రీనివాసరాజు, శివన్నారాయణ, ఎం.హైమావతి తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి కోసం ధర్నా

విశాలాంధ్ర - వేలేరుపాడు : గత కొద్ది రోజులుగా నీళ్లు రావడం లేదని పూచిరాల కాలనీ గ్రామస్తులు సోమవారం ప్రధాన రహదారిపై ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైక్య, మహిళా సమైక్య మద్దతుతో ధర్నా

చేపట్టారు. పదేపదే మోటర్లు చెడిపోవడం సక్రమంగా నీరు రాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎవరూ పట్టించుకోవడంలేదని వాపోయారు. ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు వచ్చి సమస్య పరిష్కారం కొరకు చర్యలు చేపట్టే వరకు కదలమని రోడ్డుపై సుమారు రెండు గంటలు బైఠాయించారు. విషయం తెలుసుకున్న ఎంపీడీవో అక్కడకు చేరుకొని చెడిపోయిన మోటాలను వెంటనే మరమ్మతులు చేపట్టి నీరు అందిస్తామని అలాగే పాతపుచీరాల, పుచిరాల కాలనీలకు మూడు చేతిపంపులకు జనరల్ బాడీలో తీర్మానం చేసి పంపించడం జరిగిందని అవి కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గత కొద్దిరోజుల క్రితం పిడుగుపాటు వలన మూడు బోర్లు చెడిపోవడంతో సమస్య ఏర్పడిందన్నారు. శాశ్వతం నీటి సమస్య కొరకు గ్రామస్తుల కోరిక మేరకు నూతన బోరు వేయించడం, సి హెచ్ ఎస్ ఆర్ నుండి వచ్చే పైపులను మార్చవలసిందిగా కోరడమైనదని ఉన్నతాధికారులకు విషయం తెలియజేసి నిధులు మంజూరు కొరకు చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో గ్రామస్తులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో ఏపీజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కారం దార య్య, రెపాకగొమ్ము పంచాయతీ వార్డు సభ్యులు పిట్ట సాయమ్మ, పిట్ట జయమ్మ, గ్రామస్తులు సోడే కన్నారావు, మచ్చ చందర్రావు, కోసం ముత్తయ్య, పిట్టా ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో అన్ని రోగాలకు చెక్

విశాలాంధ్ర-ముదినేపల్లి : జగనన్న ఆరోగ్య సురక్షతో అన్ని రోగాలకు మంచి వైద్యం అందుతుందని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. మండలంలోని సింగరాయపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష

శిబిరాన్ని ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో కనివిని ఎరగని రీతిలో వైసిపి ప్రభుత్వం ప్రజారోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ప్రతి పేదవాని ఇంటికి వైద్యం ఉచితంగా అందే విధంగా అన్ని రకాల వ్యాధులకు కార్పొరేట్ తరహా వైద్యం ఇవ్వడం జరుగుతుందని, లక్షలాది రూపాయల ఖర్చుతో ప్రతి పేదవాడికి ఉచితంగా శస్త్రచికిత్సలు, గుండె, మెదడు, కిడ్నీ వ్యాధులకు వైద్యం అందిస్తున్నారన్నారు. ఈ వైద్య శిబిరంలో నేత్ర పరీక్షలు ఉచితంగా కళ్ళజోళ్ళు అన్ని రకాల రక్త పరీక్షలు ఎకో, ఈసీజీ పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయిన విమల రామరాజు, తహసిల్దార్ కే శ్రీనివాస్, వైద్యులు మధుసూదనరావు, వినయ్ కుమార్, శాంతిశ్రీ, తరణి , స్వాతి వైద్య సేవలు అందించారు.

నవంబర్ 9న స్వర్ణోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -భీమవరం: నవంబర్ 9న రాజా రామ్మోహన్ రాయ్ ద్విశత జయంతి స్వర్ణోత్సవ వేడుకలు, ఆర్.ఆర్.డి. ఎస్.ప్రభుత్వ కళాశాల 50

ఏళ్ల స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని, స్వర్ణోత్సవ కమిటీ కూడా ఏర్పాటు చేసుకున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కే.జే ప్రసూన తెలిపారు. కళాశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గత నెలలో నిర్వహించాల్సిన వేడుకలు అనివార్య కారణాల వల్ల వాయిదా పడిందని, నవంబర్ 9న అందరి సహకారంతో స్వర్ణోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు చెరుకువాడ రంగసాయి, ఇందుకూరి ప్రసాదరాజు, బిహెచ్ వెంకటపతి రాజు కీలక బాధ్యతలు తీసుకున్నారని కళాశాల సిబ్బందితో ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు. వసుధ ఫౌండేషన్ రూ 10 వేలు విరాళాన్ని కళాశాల స్వర్ణోత్సవ వేడుకలకు అందించారని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు చెరుకువాడ రంగసాయి, ప్రసాద్ రాజు, వేంకటపతిరాజు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చాట్రాయి ఆసుపత్రిలో ఆపరేషన్లు చేయించండి

విశాలాంధ్ర-చాట్రాయి: గడచిన మూడు సంవత్సరాలుగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్లు చేయడం లేదని నిరుపేద మహిళలు ఇబ్బంది పడుతున్నారని సామాజిక చైతన్య వేదిక ఆర్గనైజర్ ఇవి శ్రీనివాసరావు స్పందనలో ఫిర్యాదు చేశారు. సోమవారం జగనన్నకు చెబుదాం

ప్రభుత్వ స్పందన కార్యక్రమంలో చాట్రాయి తహసీల్దార్ సిహెచ్ విశ్వనాథరావుకు ఆయన వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.2020లో కరోనా వచ్చిన దగ్గర నుండి ఆపరేషన్లు చేయడం నిలిపివేశారన్నారు. ప్రధాన కారణం ఆపరేషన్ థియేటర్ పైకప్పున పెచ్చులు ఊడి పడటం, వర్షం వచ్చినప్పుడు నీళ్లు కారడం వల్ల అటువంటి చోట ఆపరేషన్లు చేస్తే కొత్త సమస్యలు వస్తాయన్న ఉద్దేశంతో ఆపరేషన్ చేయడం నిలిపివేశారు అన్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో కూడా ప్రజాప్రతినిధులు ఈ సమస్యపై లేవనెత్తేరని గుర్తు చేశారు.

చంద్రబాబు అరెస్టు అక్రమం

విశాలాంధ్ర - నిడదవోలు : సంపదను సృష్టించే చంద్రబాబు లాంటి నీతిపరుడ్ని సంపదను దోచుకునే సైకో జగన్ అనే అవినీతి పరుడు జైల్లో పెట్టడం అక్రమమేనని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి, నిడదవోలు నియోజకవర్గ టీడీపీ పరిశీలికులు

కటకంశెట్టి ప్రభాకర్ అన్నారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ,జగన్ వైఖరి కి నిరసనగా 28వ రోజు సోమవారం నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ ఇన్‌చార్జి బూరుగుపల్లి శేషారావు నిరాహారదీక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శేషారావు మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ చేస్తున్న దీక్షకు భవన నిర్మాణ కార్మికులు, పలు సంఘాలు సంఘీభావం తెలపడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. దీక్షలోపట్టణ టీడీపీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, మండలం టీడీపీ అధ్యక్షులు వెలగన సూర్యారావు,పట్టణ టీడీపీ కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ తదితరులు సంఘీభావం తెలియజేశారు.

ఆదిత్య పెట్రోలియం టెక్నాలజీ విభాగంలో శిక్షణ తరగతులు

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో గల పెట్రోలియం టెక్నాలజీ విభాగం నందు "ఏ డబ్ల్యు ఎస్ క్లౌడ్ కంప్యూటింగ్" అనే అంశం పై శిక్షణ తరగతులు ఆరు రోజుల పాటు విజయవంతంగా

నిర్వహించడం జరిగింది అని కళాశాల ప్రిన్సిపాల్ డా ఎం శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ శిక్షణా తరగతులలో పెట్రోలియం రంగంలో వినియోగించే ఏడబ్ల్యుఎస్ అప్లికేషన్ వినియోగించే పద్ధతి వివరించి, వాటి అప్లికేషన్ డిజైన్ చేయించడమైనది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థకు చెందిన జుత్తుక లోవబాబు శిక్షణ అధిపతిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ మరియు ప్రొఫెసర్ డాక్టర్ జి. సురేష్, డీన్, అసోసియేట్ ప్రొఫెసర్ వి. సత్యనారాయణ, పెట్రోలియం విభాగం అధిపతి డాక్టర్ ఆర్. గిరి ప్రసాద్, డాక్టర్ టి. అనిల్ కుమార్ కో-ఆర్డినేటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ వివి శ్రీమన్నారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సిహెచ్ చిన సుబ్బారావు తదితరులు మరియు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

విజయవాడకు తరలిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-దేవరపల్లి : విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల సమావేశానికి గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు నాయకత్వంలో గోపాలపురం

నియోజకవర్గం వైసీపీ నాయకులు సోమవారం నాడు ప్రత్యేక బస్సులో తరలి వెళ్లారు దేవరపల్లిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పచ్చ జెండా ఊపి బస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ నేతలు మండల వైసీపీ అధ్యక్షులు ఎంపీపీలు జడ్పిటీసిలతో విజయవాడలో సోమవారనాడు సమావేశం ఏర్పాటు చేశారని తెలిపారు ఈ సమావేశానికి గోపాలపురం ఏఎంసీ చైర్మన్ జి జనార్ధన రావు దేవరపల్లి జడ్పిటిసి పొట్టి స్వర్ణలత గోపాలపురం జడ్పిటిసి కె లలిత వైసిపి నేతలు కవల శ్రీనివాస్ కూచిపూడి సతీష్ ఎస్ కే వల్లి గారపాటి రమాప్రభ కారుమంచి రమేష్ ఆరేటి సూర్యనారాయణ సాది సుబ్బారావు, నియోజకవర్గంకు చెందిన పార్టీ ప్రముఖులు తదితరులు విజయవాడ తరలి వెళ్లారు.

శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ అభివృద్ధి నూతన సేవా సమితి

విశాలాంధ్ర - పిఠాపురం టౌన్ : స్వయంభూ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఆలయ అభివృద్ధి సేవా కమిటీ గత 30 సంవత్సరాలుగా పని చేస్తోంది. ఈ ఆలయం

అభివృద్ధి కొరకు వారు ఎనలేని సేవలు చేశారు. అయితే నేడు ఆ సేవా సమితిని పునః ప్రారంభించి, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుని ప్రెసిడెంట్‌గా చెరుకుపల్లి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్‌గా ఆర్. రాజు, సెక్రటరీగా చెరుకుపల్లి రామ్మోహన్, జాయింట్ సెక్రటరీగా మాల్యాల గోపాలకృష్ణ, ముఖ్య సలహాధారుడిగా వార్డు కౌన్సిలర్ తలిశెట్టి వేంకటేశ్వరావు మరియు చాడ రామకృష్ణ నలుగురు మహిళా సభ్యులతో ఈ సేవాసమితి ఏర్పాటు చేసామని ప్రెసిడెంట్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వేణుగోపాల స్వామి ఆలయాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు ఎనలేని సేవల అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు శ్రీదేవి ఉత్సవ కమిటీ ఆహ్వాన పత్రిక అందజేత

విశాలాంధ్ర - అమలాపురం : ప్రఖ్యాతి గాంచిన అమలాపురం ముస్లిం వీధిలోని శ్రీదేవి ఉత్సవ కమిటీ 44వ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు ఉత్సవ కమిటీ ప్రతినిధులు అందజేసారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ని స్వయంగా కలసి ఆహ్వానించిన ఉత్సవ కమిటీ ప్రతినిధులు గంగాబత్తుల బుజ్జి, మామిడిపల్లి రాంబాబు, వెలిగట్ల జగదీష్, గంగాబత్తుల వెంకన్న తదితరులు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సేవా రంగాలలో శ్రీదేవి ఉత్సవ కమిటీ సేవలు అభినందనీయమని అన్నారు.

మొసలిని పట్టుకోండి మహాప్రభో!

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం దగ్గరలో నడిపూడి లాకులు వద్ద మొసలి హల్‌చల్ చేసింది. లాకు వద్ద నుండి ఎర్ర వంతెన, నల్లవంతెన మధ్యకు వచ్చిందని, జిల్లా ఎన్‌జెపి అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణమూర్తి తెలిపారు. అమలాపురం

పట్టణ మున్సిపల్ కమిషనర్ హెచ్చరిక చేయడం జరిగిందని, రజకులు మత్స్యకారులు, బాటసారులు కాలవ వద్ద సంచరించరాదని, ఫారెస్ట్ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, వీటిపై వెంటనే స్పందించి మొసలిని పట్టుకోవాలని ప్రజలకు ప్రాణ రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని ఎన్‌జెపి పార్టీ జిల్లా అధ్యక్షులు దేవాదుల ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో బైరిశెట్టి చంద్రావు, బొంతు నరేష్ బాబు, కొత్తలంక శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిపై పోరాటం

విశాలాంధ్ర-ఏలూరు: సైకో ముఖ్యమంత్రి జగన్ ప్రజా వ్యతిరేక విధానాలతో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని, నియంత పై పోరాటానికి రాష్ట్ర ప్రజలు సిద్ధమయ్యారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి బడేటి

చంటి హెచ్చరించారు. టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఏలూరు చేపల తూము సెంటర్లో టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 28వ రోజుకు చేరుకున్నాయి. టిడిపి ఇన్‌చార్జి బడేటి చంటి ప్రారంభించిన దీక్షా శిబిరంలో తవ్వా అరుణ కుమారి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ప్రముఖులు, వివిధ కుల సంఘాల పెద్దలు, వాణిజ్య విభాగాల ప్రతినిధులు, పలువురు వ్యాపారస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ రాక్షస పాలన సాగిస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ, మాజీ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు,తవ్వారు కుమారి, రేవుల గడ్డ లాలా లజపతిరాయ్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్యాంధ్రప్రదేశ్

విశాలాంధ్ర - ఆలమూరు : పేదల ఆరోగ్య రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా రాష్ట్రాన్ని సీఎం వైఎస్ జగన్ ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతున్నారని సర్పంచ్ వనుం చిన్నావతి జార్జిబాబు, ఎంపీటీసీ యనమదల స్వాతి, సొసైటీ అధ్యక్షుడు

గుత్తుల శ్రీనివాస్, వైఎస్సార్సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జుత్తుక శ్రీనివాస్ అన్నారు. ఆలమూరు మండలంలోని పెనికేరులో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఎంపిడివో కె జాన్ లింకన్, డిప్యూటీ తహసీల్దార్ ఎం. జానకి రాఘవ, ఏపీఎం ఎం. ధనరాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి జాజుల అయ్యన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రికి చెందిన ప్రత్యేక వైద్య నిపుణులు ఇ. మౌళి, పి. వసంతలక్ష్మితో పాటు స్థానిక వైద్యాధికారులు ఆర్ మల్లిఖార్జున, పి భవానీ శంకర్, డి సువర్చల దేవి, నేత్ర వైద్య నిపుణురాలు పి శ్రీలక్ష్మి పాల్గొని 412 మందికి మెరుగైన వైద్య సేవలు అందించి 105 రకాల మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ పి రాధాకృష్ణ, హెల్త్ ఎడ్యుకేటర్ ఏవివి రాజా, సూపర్వైజర్లు పి. ఉమ, ఎం శ్రీనివాసరావు, వై అరుంధతి, ఫార్మాసిస్టు సుగుణ లక్ష్మి, ఏఎన్ఎం టి. సుశీల, లాబ్ టెక్నీషియన్ పి. రాజా రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దోమల నిర్మూలనకు చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట పట్టణంలోని అన్ని వార్డులోని ప్రజలు పలు రకాల జ్వరాలతో బాధపడుతున్నందున పట్టణంలో దోమల నివారణకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా మానవ హక్కుల సంఘం నాయకులు మున్సిపల్ కమిషనర్ జె రామారావుకు వినతిపత్రం అందజేశారు. సోమవారం మానవ హక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ,

నాయకులు ఎండి వల్లీ భాషలు కమిషనర్ను కలిసి దోమల సమస్యపై విన్నవించారు. డ్రైన్లలో పూడికలు పేరుకుపోయి ఉండడంతో దోమల అభివృద్ధి చెందుతున్నాయన్నారు. దామకాటుకు గురై అనేకమంది ప్రజలు డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా, విష జ్వరాల వంటి బలహీనతలకు గురై ప్రభుత్వాసుపత్రుల్లో, ప్రైవేట్ ఆస్పత్రిలోనూ చికిత్స పొందుతున్నారన్నారు. అధికారులు తక్షణమే స్పందించి దోమల నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు.

పి నాయకంపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం పి నాయకంపల్లిలో గ్రామ సర్పంచ్ మలిరెడ్డి అన్నపూర్ణ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైయస్సార్సీపీ యువ నాయకులు మలిరెడ్డి పాపారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి

జగన్మోహన్ రెడ్డి పేదలకు అందిస్తున్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి సచివాలయంలోనూ ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు ప్రజలకు నిర్వహించి, సంబంధిత వ్యాధులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరామన్, ఈఓపిఆర్ డి మూర్తి, కార్యదర్శి పోతుల శిరీష, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగ పార్వతి, చెల్లారావు, వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఏఎన్ఎంలు వెంకటలక్ష్మి, హేమ, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు సిద్ధం

- జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి

విశాలాంధ్ర -భీమవరం: రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి తెలిపారు.సోమవారం స్థానిక యస్ఆర్ కెఆర్ ఇంజనీరింగు కాలేజీ సమావేశ మందిరంలో ధాన్యం

సేకరణపై అవగాహన, శిక్షణా సదస్సు కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, టెక్నికల్ అసిస్టెంట్లతో నిర్వహించారు. శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్ళలో మన జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచేందుకు కార్యచరణ రూపొందించు కోవాలన్నారు. రైతు పండించిన ధాన్యం అంతా కొనుగోలు కేంద్రాలకు వచ్చేలా స్నేహపూరిత వాతావర ణంలో అధికారులు, సిబ్బంది పనిచేయాలన్నారు. జిల్లాలో 314 రైతు భరోసా కేంద్రాల పరిధిలో 1 లక్ష 95 వేల 873 ఎకరాలు వరి సాగు జరిగిందన్నారు. 4 లక్షల 65 వేల 393 మెట్రిక్ ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించడం జరిగింది అన్నారు. ఈ నెల 15వ తేదీన తాడేపల్లిగూడెం రైతు బరోసా కేంద్రాలలో ధాన్యం కొనుగోలును లాంఛనంగా ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ సారి ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇంబ్బందులు తలెత్తకుండా పక్కాగా ముందస్తు ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసుకుని అమలు చేయాలన్నారు. హమాలి, వాహనాలు, గోనే సంచులు ఖర్చులను ఆ రైతు పెట్టుకుంటే తిరిగి ఆ నగదును రైతుల ఖాతాలకు జమ చేయడం జరుగుతుంద న్నారు. రైతు కల్లం నుండి ధాన్యం సేకరిస్తున్నాము కనుక ధాన్యం కొనుగోలు నూటికి నూరు శాతం సులువు అవుతుందన్నారు. రైతులకు అవగాహన సదస్సుల ద్వారా పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉండే సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పూర్తి స్థాయిలో టెక్నికల్ పరికరాలు, తగినన్ని గోనె సంచులు నిల్వలు ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి సూచించారు.ఈ సమావేశంలో తాడేపల్లిగూడెం ఆర్డీవో కె.చెన్నయ్య, సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాదు, డియస్ వో యన్.సరోజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డిసివో యం.రవి కుమార్, ఏయస్ వో యం.రవి శంకర్, తహశీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు, డేటా ఎంట్రీ అపరేటర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, రైతు బరోసా కేంద్రాలు సిబ్బంది, హెల్పర్సు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: జగనన్న ఆరోగ్య సురక్షను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తహసిల్దార్ జెవి సుబ్బారావు తెలిపారు. మక్కినవారి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో డెంగ్యూ, మలేరియా, బీపీ, షుగర్ వంటి 9 రకాల రక్త పరీక్షలు నిర్వహించి 150 రకాల మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళ జోళ్ళు ఆపరేషన్ ల కొరకు సిఫార్సు చేసినట్లు ఆయన తెలిపారు. పేద కుటుంబాలకు జగనన్న ఆరోగ్య సురక్ష వరం లాంటిది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధి కారులు ఫణీంద్ర బాబు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.